క్లుప్తంగా

నేడు రాజేష్ ఎన్నికల ప్రచారం

నాగలాపురం: మండలంలోని పలు గ్రా మాల్లో శనివారం వైఎస్సార్ సీపీ సత్యవేడు అభ్యర్థి నూకతోటి రాజేష్ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని పార్టీ మండల అధ్యక్షుడు అపరంజిరాజు తెలిపారు. ఉదయం 8 గంటలకు కాళంజేరిలో ప్రచారం ప్రారంభమవుతుందని, కృష్ణాపురం, వేంబాక్కం పంచాయతీల్లో ప్రచారం జరుగుతుందని పేర్కొన్నారు. పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

సత్యవేడు: దాసుకుప్పం సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఇన్‌చార్జి ఏఈ రాజ్‌కిరణ్ తెలిపారు. ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని దాసుకుప్పం, చెన్నేరి, పు దుకుప్పం, సీతారాంపేట, ఆంబాకం, శిరునంబూదూరు, మదనంజేరి, పేరడం గ్రా మాలకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు ఈ విషయాన్ని గుర్తించాలని కోరారు.

నాగలాపురం మండలంలో..

నాగలాపురం: మండలంలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీ చంద్ర నాయక్, ఏఈ జైసాయి తెలిపారు. సబ్ స్టేషన్‌లో మెయింటెనెన్స్ పను లు, లైన్ల మరమ్మతుల కారణంగా ఉదయం 9 నుంచి మధ్యాహ్న ఒంటి గంట వరకు మండలం మొత్తం అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

గుండెపోటుతో అకౌంటెంట్ మృతి


నందిని(ఫైల్)

సత్యవేడు: స్థానిక వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయం అకౌంటెంట్, డేటాఎంట్రీ ఆ పరేటర్ నందిని(32) గుండెపోటుతో మృతి చెందారు. గురువారం రాత్రి ఆమె అస్వస్థతకు గురి కావడంతో పట్టణంలోని కమ్యూనిటీ వైద్యశాలకు తీసుకెళ్లారు. డాక్టర్ పరీక్షించి చెన్నై వైద్యశాలకు రెఫర్ చేశారు. చెన్నైకు తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతి చెందారు. ఆమె మృతదేహాన్ని సందర్శించి పలు సంఘాల నాయకులు, కార్యాల సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆమె స్వగ్రామం కాళమ నాయుడుపేటలో అంత్యక్రియలు నిర్వహించారు.

ట్రాక్టర్ చోరీ కేసులో నిందితుడి అరెస్ట్

ఏర్పేడు: మండలంలోని ఐఐటీ సమీపంలోని పెట్రోలు బంక్ వద్ద ట్రాక్టర్ చోరీ కేసులో నిందితుడిని అరెస్ట్ చేసినట్లు శుక్రవారం ఏర్పేడు సీఐ శ్రీరామశ్రీనివాసులు తెలిపారు. సీఐ అందించిన వివరాలు.. ఏర్పేడు కమ్మ వీధికి చెందిన చౌదరి ఈనెల 10వ తేదీ రాత్రి మండలంలోని ఐఐటీ సమీపంలోని పెట్రోల్ బంకు వద్ద జాన్‌డీర్ ట్రాక్టర్‌ను పార్క్ చేశాడు. 11న ఉదయం వెళ్లి చూస్తే ట్రాక్టర్ లేదు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. తమిళనాడు రాష్ట్రం కృష్ణగిరి జిల్లా, ఉత్తమగిరి తాలూకా, మోటూరు గ్రామానికి చెందిన సి. రాజశేఖరంగా గుర్తించారు. మండలంలోని పల్లం బస్టాప్ వద్ద ఉండగా నిందితుడిని అరెస్ట్ చేసి, కోర్టులో హాజరు పరిచినట్లు సీఐ చెప్పారు.

నేర చరితులనే బైండోవర్ చేస్తాం

శ్రీకాళహస్తి: విపక్షాలకు చెందిన వారికి మా త్రమే బైండోవర్ నోటీసులు అందిస్తున్నామ నేది అవాస్తవమని డీఎస్పీ మల్లికార్జునరెడ్డి అ న్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రశాంత సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా రౌడీషీటర్లకు, గత ఎన్నికల సమయంలో నమోదైన కేసుల్లోని నిందితులు, నేర చరిత్ర ఉన్న వారికి తహసీల్దార్లకు సమాచారం ఇచ్చి బైండోవర్ కోరామన్నారు. అయితే విపక్షాలపై మాత్రమే బైండోవర్ కేసులు పెడుతున్నామనేది అవాస్తవమన్నారు. పోలీసులు ఏ ఒక్కరికీ అనుకూలంగా, వ్యతిరేకంగా వ్యవహరించరని స్పష్టం చేశారు. ఇలాంటి వార్తలు రాసే ముందు తమను వివరణ కోరితే బాగుంటుందన్నారు.

ఇంటర్‌లో సత్తా చాటిన రాయలసీమ కళాశాల


యు.గీతిక కేఎం షాహిద్ బి.శ్రీను

శ్రీకాళహస్తి: పట్టణంలోని రాయలసీమ కళాశాలలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో సత్తాచాటింది. అన్ని గ్రూపుల్లోనూ ఉత్తమ మార్కులు సాధించినట్టు కళాశాల డైరెక్టర్ సుబ్బరామిరెడ్డి, ప్రిన్సిపల్ జయభారత్‌రెడ్డి వెల్లడించారు. ప్రథమ సంవత్సరం బైపీసీలో యు.గీతిక 440కి 430, జి.పద్మశ్రీ 440కి 411 సాధించినట్టు తెలిపారు. ఎంపీసీలో కేఎం.షాహిద్ 470కి 460, బి.శ్రీను 479కి 460 సాధించారు. సీఈసీ గ్రూపు జీ.నాగేశ్వరి 500కు 476, ఐ.మునిరెడ్డమ్మ 500కు 470, టీ.రేవతి 500కు 463 సాధించారు. అదేవిధంగా ద్వితీయ సంవత్సరానికి సంబంధించి ఎంపీసీలో ఎస్.హరి 1000కి 970, బైపీసీలో కే.మేఘన 1000కి 936, సీఈసీలో ఆర్.కీర్తన 1000కి 965 మార్కులు సాధించారు. వీరిని కళాశాల అధ్యాపకులతోపాటు డైరెక్టర్, ప్రిన్సిపల్ అభినందించారు.


జి.నాగేశ్వరి ఐ.మునిరెడ్డమ్మ టి.రేవతి

సంక్షేమానికి మద్దతు పలకండి



ప్రచారంలో మాట్లాడుతున్న బియ్యపు మధుసూదన్‌రెడ్డి, ఏడో వార్డులో వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న మధుసూదన్‌రెడ్డి

- అందుబాటులో ఉంటా ఆశీర్వదించండి
- ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

శ్రీకాళహస్తి: నవరత్నాల పథకాలతో సీఎం జగనన్న ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలను అందించారని, ఇదే సంక్షేమ పాలన కొనసాగాలంటే ఆయన మళ్లీ ముఖ్యమంత్రి అయ్యేలా ఆశీర్వదించాలని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కోరారు. పట్టణంలో 6 నుంచి 10వ వార్డు పరిధిలో శుక్రవారం ఆయన ప్రజా ఆశీర్వాద పాదయాత్ర చేపట్టారు. తొలుత కోర్టు వద్ద నుంచి యాత్ర ప్రారంభించారు. 6వ వార్డులో మిద్దెల హరి స్వాగతం పలికి పూలమాలతో స్వాగతం పలికారు. అక్కడి నుంచి దర్గా మీదుగా సాలిపేటలో భావనరుషి సత్రం మీదుగా పాదయాత్ర ప్రచారం సాగింది. 7వవార్డు గాండ్ల వీధి, తెట్టు ప్రధానమార్గం శ్రీవీరబ్రహ్మంగారిగుడిమీదుగా 8వ వార్డులోకి ప్రవేశించారు. 7వవార్డులో మునిరాజా, ప్రభాకర్, శివ, వార్డు ఇన్‌చార్జులు పూలమాలలు వేసి స్వాగతం పలికారు. 8వ వార్డులో చంద్రరాజు ఆధ్వర్యంలో పాదయాత్ర కొనసాగింది. అనంతరం కార్గిల్ సెంటర్ వద్ద 9వ వార్డు నాయకులు క్రేన్‌తో పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. 10వ వార్డుకు సంబంధించి కార్గిల్ సెంటర్, కొత్తపేటమీదుగా పాతవరదయ్య పాళెంరోడ్డు, అంబేడ్కర్ సర్కిల్ వద్దకు చేరుకున్నారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ లబ్ధి

అయా వార్డుల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న సంక్షేమ పథకాల లబ్ధి ప్రతి ఇంటికీ అందిందని తెలిపారు. తాను గత ఎన్నికల్లో ఎమ్మెల్యే అయినప్పటి నుంచి ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేశానన్నారు. నియోజకవర్గంలో 30 సంవత్సరాల్లో జరగని అభివృద్ధిని నాలుగున్నర ఏళ్లలో చేసి చూపించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో సు మారు 25 వేల మందికి ఇంటి స్థలాలు ఇచ్చి పేదవారిని ఆస్తిపరులను చేశామని తెలిపారు. విద్యను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం అమ్మఒడి ఇచ్చి ఆదుకుంటే తన వంతుగా ప్రైవేటు పాఠశాలల్లో మాట్లాడి పేదవారికి ఉచితంగా కొన్ని సీట్లను కేటాయించేలా కృషి చేశానని పేర్కొన్నారు. రైతుల కోసం జగనన్న రైతు భరోసా ఇచ్చి ఆదుకుంటే తన వంతుగా భూసార పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసి ఆదుకున్నట్లు తెలిపారు. ఉత్పత్తులను అమ్ముకునేందుకు దుకాణాలు కేటాయించామన్నారు. ఏపీసీడ్స్ ద్వారా విత్తనాలు ఇచ్చి ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేసేందుకు శాయశక్తుల ప్రయత్నించామన్నారు.


ఎమ్మెల్యేకు గజమాలతో ఆత్మీయ స్వాగతం

తెలుగుగంగతో పొలాలకు నీళ్లు

తొట్టంబేడు మండలంలో కళ్లముందే తెలుగుగంగ పారుతున్నా పొలాలు ఎండిపోతున్నట్లు రైతు లు చెప్పడంతో సొంత నిధులో రూ.కోటి వెచ్చించి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటిని అందించి ఆదుకున్నట్లు ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఐదు సంవత్సరాలు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను గత 30 సంవత్సరాల్లో ఎన్నడూ జరగని రీతిలో నిర్వహించినట్లు పేర్కొన్నారు. 13 ఆలయాలను జీర్ణోద్ధరణ చేసి కుంభాభిషేకాలు నిర్వహించినట్లు తెలిపారు. శ్రీకాళహస్తి వాసుల శ్మశాన వాటిక కల నిజం చేసి రూ.3కోట్లతో బర్నింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశామన్నారు. రూ.50 కోట్ల కేంద్ర నిధులతో స్వర్ణముఖిలో డ్యామ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా 7వ వార్డు పరిధిలో 30 మంది టీడీపీ నాయకులు వైఎస్సార్ సీపీలో చేరారు. శ్రీకాళహస్తీశ్వ రస్వామి ఆలయ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ మిద్దెలహరి, నాయకులు గుమ్మడి బాలకృష్ణ య్య, జనార్దన్‌రావ్ పవార్, లోకేష్‌యాదవ్, పగడాల రాజు, ప్రభాకర్, వాసు, నారాయణ, లక్ష్మ య్య, వెంకటేష్, జనార్దన్, ఉదయ్, రాజేష్, శ్యా మ్, జయ, మునిరత్నం, నాగార్జున, సుబ్రహ్మణ్యం, వెంకటేష్, మునిరాజా, కల్యాణి, చంద్రరాజు, పాలమంగళం రవి, ఆర్కాడు శేఖర్, అమాన్, ప్రమీలమ్మ, హరినాథ్, సుందరరామిరెడ్డి, మ ల్లికార్జున్ గైడ్, గరికపాటి చంద్రశేఖర్, కంఠా ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

మధుసూదన్‌రెడ్డి గెలిస్తే మరింత అభివృద్ధి


గురవరాజుపల్లెలో ప్రచారం చేస్తున్న బియ్యపు శ్రీవాణిరెడ్డి

రేణిగుంట: శ్రీకాళహస్తి నుంచి వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బియ్యపు మధుసూదన్‌రెడ్డిని మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తారని ఆయన సతీమణి శ్రీవాణిరెడ్డి కోరారు. రేణిగుంట మండలం గురవరాజుపల్లె, ఎస్టీ కాలనీలో శుక్రవారం సాయంత్రం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత గ్రామ సర్పంచ్ డి.షైనాజ్‌బీ, దేవరపల్లి రహీం, శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ స్వాగతం పలికారు. భారీగా బాణాసంచా కాలుస్తూ, డప్పు వాయిద్యాలు నడుమ పూలు చల్లుతూ, మహిళలు కర్పూర హారతులు పట్టారు. పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఆమె ఇంటింటికీ వెళ్లి నాలుగన్నరేళ్లలో ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో గత 30 ఏళ్లలో జరగని అభివృద్ధిని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డిని చేసి చూపించారని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో గెలిచి నప్పటి నుంచి ఆయన శ్రీకాళహస్తిలోనే కార్యాలయం ఏర్పాటు చేసి అందరికీ అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తున్నారని తెలిపారు. కరోనా కష్టకాలంలో ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి నియోజకవర్గ ప్రజలకు అన్నీ తానై సేవ చేశారని గుర్తు చేశారు. కష్టకాలంలో పక్క రాష్ట్రాల్లో దాక్కున్నవారంతా ఇప్పుడు ఎన్నికలకు రెండు నెలలు ముందు వచ్చి మోసపూరిత మాటలతో ప్రజలను మరోసారి మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి మరోసారి బియ్యపు మధుసూదన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. అలాగే ఈ పాలనలో లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ జగనన్నకు అండగా నిలవాలని శ్రీవాణిరెడ్డి విజ్ఞప్తి చేశారు. జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సి.తిరుమలరెడ్డి, ఎంపీపీ కలపాటి హరిప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు సంధ్యారాణి, పార్టీ మండల అధ్యక్షుడు గంగారి రమేష్, జువ్వల దయాకర్‌రెడ్డి, పన్నీరుకాల్వ శ్రీధర్‌రెడ్డి, పేరూరు మునిరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు గణేష్‌రెడ్డి, రైతు సలహా మండలి నియోజకవర్గ అధ్యక్షుడు శంకర్‌రెడ్డి, దేవరపల్లి రహీం, సర్పంచ్ డి.షైనాజ్‌బీ, నాయకులు చిన్నబాబు, సిద్దు, అబ్దుల్లా, రాజా, మీరా, రహంతుల్లా, నౌద్దీన్, గిరి, సాయి, అల్లాబాషా, కాశీం, ఇస్మాయిల్, నాగూర్, మునార్, సురేష్, శీను, వార్డు సభ్యులు, మన్యం శ్రీనివాసులురెడ్డి, ప్రభాకర్, యోగేశ్వరరెడ్డి, బాబ్జిరెడ్డి, విశ్వనాథ్‌యాదవ్, దిలీప్ పాల్గొన్నారు.


పూల వర్షంతో మహిళల ఆత్మీయ స్వాగతం

ప్రభుత్వంపై బురదజల్లే యత్నం

ఏర్పేడు: కుల, మత, రాజకీయాలకతీతంగా, అర్హతే ప్రామాణికంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఐదేళ్లపాటు అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేసింది. పచ్చమీడియా ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తోంది. మండలంలోని ఆమందూరు పంచాయతీ సర్పంచ్ బాల గురునాథంకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. పిల్లలు ఏర్పేడులోని ఓ ప్రైవేట్ పాఠశాలలో చదువుకుంటున్నారు. కుమారుడు 2022–2023 ఏడాదికి 1వ తరగతికి చేరుకున్నాడు. ఈ క్రమంలో అమ్మఒడికి దరఖాస్తు చేసుకోగా ఎన్‌పీసీఎల్ సమస్యతో అందలేదు. అలాగే మండలంలోని వికృతమాల గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు హేమాక్షికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ కుటుంబానికి ప్రతి నెలా 300 యూనిట్లకు పైగా విద్యుత్ బిల్లు వస్తుండడంతో అమ్మఒడి రాలేదు. ఈ విషయాలు తెలుసుకోకుండా శుక్రవారం అమ్మ ఒడి..చిక్కుముడి అనే శీర్షికన ఈనాడులో కథనం ప్రచురితమైంది. అర్హతలేకుండా ప్రభుత్వ పథకాలు ఎలా అందుతాయని, ఇలాంటి పిచ్చి రాతలు రాయడం తగదని ఆయా గ్రామాల ప్రజలు మండిపడ్డారు.

ఇంటర్ ఫలితాల్లో విక్రమ్ విద్యార్థుల సత్తా


ఉత్తమ ఫలితాలు సాధించిన విక్రమ్ విద్యార్థులు

శ్రీకాళహస్తి: ఇంటర్మీడియెట్ ఫలితాల్లో విక్రమ్ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో ఎం.పావని 470 మార్కులకు 466 సాధించి పట్టణంలో మొదటి స్థానం సాధించింది. బైపీసీలో సందీప్ 412మార్కులు, ఎంఈసీలో స్నేహ జైన్ 446మార్కులు, సీఈసీలో లయ 466 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో బైపీసీలో మోక్షిత 982మార్కులు, దీపిక 968మార్కులు, ఎంఈసీలో డింపుల్ 953మార్కులు సీఈసీలో మహేంద్ర 940 మార్కులతో టాపర్లుగా నిలిచారు. వీరిని కళాశాల డైరెక్టర్ డాక్టర్ చంద్రశేఖర్, కరస్పాండెంట్ మునిలక్ష్మి, సిబ్బంది అభినందించారు.

రాయలసీమ కళాశాలలో..

రాయలసీమ కళాశాలలో మొదటి సంవత్సరం బైపీసీలో గీతిక 430, పద్మశ్రీ 411మార్కులు, సీఈసీలో నగేశ్వరి 476, మునిరెడ్డమ్మ 470 మార్కులు సాధించారు. వీరిని కరస్పాండెంట్ కాయం సుబ్బరామిరెడ్డి, ప్రిన్సిపాల్ జయభారత్‌రెడ్డి, అధ్యాపకులు అభినందించారు. ఎంజీఎం కళాశాల విద్యార్థులు కూడా సత్తా చాటారు. వారిని కళాశాల నిర్వాహకులు అభినందించారు.


ప్రతిభ చాటిన రాయలసీమ విద్యార్థులు

ముక్కంటి సేవలో జపాన్ భక్తులు



శ్రీకాళహస్తి: శ్రీజ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని శుక్రవారం 16మంది జపాన్ భక్తులు దర్శించుకున్నారు. ఆలయఅధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో వేదపండితులు వారిని ఆశీర్వదించారు.

ఆరోగ్య సురక్షలో మెరుగైన వైద్యం

సత్యవేడు: జగనన్న ఆరోగ్య వైద్య శిబిరాలతో గ్రామాల్లోనే మెరుగైన వైద్యం అందుతోందని దాసుకుప్పం పీహెచ్‌సీ వైద్యాధికారి మురళీ కృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని కన్నావరంలో రెండో విడత ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారులు మురళీకృష్ణ, చంద్రన్, కంటి వైద్య నిపుణులు తేజస్వి కలసి 312 మంది రోగులను పరీక్షించారు. ఎంఎల్‌హెచ్‌పీ, ఏఎన్ఎం బీపీ, షుగర్ తదితర పరీక్షలు చేశారు.11 మందికి కంటి పరీక్షలు, 12 మంది విద్యార్థులకు కంటి, గొంతు పరీక్షలు చేశారు. ఎంపీహెచ్‌ఈఓ సుబ్రమణ్యం, సెక్రటరీ వాసు, ఎంఎల్‌హెచ్‌పీ లలిత, ఫార్మాసిస్టు భార్గవి, ఏఎన్ఎంలు ఇంద్రాణి, శ్రీదేవి, లావణ్య, యమున, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలకేంద్రంలోని ప్రభుత్వాస్పత్రిలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ వందన అభియాన్ పథకం కింద శుక్రవారం 82 మంది గర్భిణులకు వైద్యాధికారులు మాధవి, దివాకర్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటి కాన్పు వారందరూ ప్రధానమంత్రి మాతృత్వ వందన అభియాన్ యోజన పథకం దరఖాస్తు కోసం బ్యాంకు అకౌంట్, ఆధార్ కార్డు, మొబైల్ నంబర్లను అందజేయాలని తెలిపారు. ఉచితంగా క్యాల్షియం, విటమిన్ మాత్రలను పంపిణీ చేశారు. గర్భిణులు తప్పనిసరిగా ప్రతి నెలా వైద్య పరీక్షలు చేసుకోవాలని, ఆకుకూరలు, పండ్లు, కాయకూరలు, పాలు, గుడ్లు వంటి బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలని సూచించారు. సీహెచ్‌ఓ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల వద్ద సౌకర్యాలు కల్పించాలి

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలో ఉపాధి హామీ పనుల వద్ద వేసవి నేపథ్యంలో కూలీలకు వడదెబ్బ తగలకుండా నీరు, నీడ, సౌకర్యాలతోపాటు, ప్రథమ చికిత్స బాక్స్ ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఎంపీడీఓ ప్రతాప్‌రెడ్డి ఆదేశించారు. ఆయన శుక్రవారం గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించారు. కూలీల హాజరు పరిశీలించి, సమస్యలను తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ కూలీలు నాలుగు గంటల పాటు పనిచేస్తే రూ.272 లు కూలి వస్తుందని, రోజుకు 5 వేల మంది పనిచేయాలని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీలో పండ్లతోటలు పెంపకం వైపు రైతులకు అవగాహన కల్పించి, వారి నుంచి నెలాఖరులోపు దరఖాస్తులను స్వీకరించాలన్నారు. ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి..


కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బియ్యపు పవిత్రారెడ్డి

ఏర్పేడు: మండలంలోని వికృతమాల గ్రామానికి చెందిన పలువురు టీడీపీ నాయకులు వైఎస్సార్ సీపీలోకి చేరారు. శుక్రవారం మండలంలోని వికృతమాల గ్రామంలో వైఎస్సార్ సీపీ రేణిగుంట మండల ఇన్‌చార్జ్ బియ్యపు పవిత్రారెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీకి చెందిన పూల రజని కుటుంబ సభ్యులు, పలువురు నాయకులు వైఎస్సార్ సీపీలో చేరగా, పవిత్రారెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు చెప్పారు.

జగనన్న పాలన దేశానికే ఆదర్శం

ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి పాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందని వైఎస్సార్ సీపీ రేణిగుంట మండల ఇన్‌చార్జ్ బియ్యపు పవిత్రారెడ్డి అన్నారు. మండలంలోని వికృతమాల, ఎస్సీ కాలనీలో ఆమె ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి పథకాల లబ్ధిని వివరించారు. ఆమె మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో గ్రామాల్లోనే రూ.కోట్లు వెచ్చించి ప్రభుత్వ భవనాలను నిర్మించి, పాలనను ప్రజల వద్దకే తీసుకు వచ్చినట్లు తెలిపారు. టీడీపీ నాయకులు కళ్లుండి చూడలేని స్థితిలో ఉన్నారని ఎద్దేవా చేశారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగానికి జగనన్న పెద్దపీట వేశారని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపిన ఘనత సీఎం జగనన్నకే దక్కుతుందన్నారు. ఇదే పాలన కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో జగనన్నను గెలిపించి మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. అలాగే శ్రీకాళహస్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న బియ్యపు మధుసూదన్‌రెడ్డిని మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తారని తెలిపారు. నాలుగున్నర సంవత్సరం ప్రజలకు కనిపించని బొజ్జల కుటుంబం నేడు ఎన్నికలకు ముందు వచ్చి ప్రజలకు మాయ మాటలు చెబుతున్నారని ఆరోపించారు, ప్రజలు విజ్ఞతతో ఆలోచించి పనిచేసే నాయకుడైన మధు సూదన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. పార్టీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, ఎంపీపీ గీత, సర్పంచ్ రుక్మిణి, ఎంపీటీసీ సభ్యుడు రవి, కో–ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, పార్టీ మండల అధ్యక్షుడు రమణయ్య యాదవ్, మాజీ అధ్యక్షుడు గురవారెడ్డి, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి రామయ్య ఆచారి, సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, నాయకులు రామ్మూర్తి, యల్లప్పరెడ్డి, ఐతేపల్లి గురునాథం, గాండ్ల శివకుమార్, గెరటారెడ్డి, ఢిల్లీబాబు, కేశవులురెడ్డి, మునిరెడ్డి, గిరి, దామోదరంరెడ్డి, సూరి, రాజులపాలెం రమేష్, రాజశేఖర్‌రెడ్డి, మురగయ్య, సురేఖ, గుణశేఖర్ నా యుడు, చల్లా సుబ్రమణ్యం, అయోధ్య, వెంకట్రా మ నాయుడు, మునిరత్నం నాయుడు,రాంబత్తె య్య, జీపీ యాద వ్, సాయి, చెంగల్‌రాయులు పాల్గొన్నారు.


వికృతమాల గ్రామంలో ఇంటింటి ప్రచారంలో బియ్యపు పవిత్రారెడ్డి

వలంటీర్లు మూకుమ్మడి రాజీనామా


ఏర్పేడు: రాజీనామా పత్రాలు చూపుతున్న వలంటీర్లు


ఎంపీడీఓకు రాజీనామా లేఖను అందిస్తున్న వలంటీర్

ఏర్పేడు: టీడీపీ అండ్ కో చేస్తున్న వ్యాఖ్యలను నిరసిస్తూ మండలంలోని కొత్తవీరాపురం సచివాలయ పరిధిలోని నలుగురు వలంటీర్లు తమ ఉద్యోగానికి రాజీనామా చేశారు. గురువారం వలంటీర్లు సురేంద్ర, అయ్యప్ప, మహేష్, సంధ్య స్వచ్ఛందంగా తమ రాజీనామా పత్రాలను ఎంపీడీఓ గిడ్డయ్యను కలిసి అందజేశారు. ఎంతో గౌరవ ప్రదమైన వృత్తిలో వలంటీర్లను వైఎస్సార్ సీపీ ప్రభుత్వం నియమిస్తే టీడీపీ అండ్ కో విషం చిమ్మడం అన్యాయమని, వలంటీర్ల సేవలపై టీడీపీ దిగజారుడు వ్యాఖ్యలకు మనస్తాపం చెంది రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జగనన్న మళ్లీ సీఎం కావడం ఖాయమన్నారు. జగనన్న విజయం కోసం శక్తివంచనలేకుండా పని చేస్తామని వారు స్పష్టం చేశారు.

వలంటీర్ రాజీనామా

నాగలాపురం: నాగలాపురం మండలం వేంబాక్కం పంచాయతీ గోపాలపురం వలంటీర్ ఢిల్లీబాబు శుక్రవారం స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. ఈ మేరకు ఎంపీడీఓ పీఎంకె బాబుకు తన రాజీనామ లేఖను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వలంటీర్లపై తెలుగుదేశం నేతల వ్యాఖ్యలను నిరసిస్తూ రాజీనామా చేసినట్లు తెలిపారు.

ప్రభుత్వ కళాశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత


సత్యవేడు: కీర్తి కన్మణి మహదీప్ సంధ్య

సత్యవేడు: ఇంటర్మీడియెట్ పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు వందశాతం ఫలితాలు సాధించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం 73మంది, ద్వితీయ సంవత్సరం 88 మంది పరీక్షకు హాజరు కాగా, 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ జగన్మోహన్ ఆచార్యులు తెలిపారు. బాలికల జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం 12 మంది, ద్వితీయ సంవత్సరం పది మంది పరీక్షకు హాజరు కాగా వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ వి.వాణి తెలిపారు. అలాగే డాక్టర్ అంబేడ్కర్‌గురుకుల పాఠశాలలో ప్రథమ సంవత్సరం 72మంది, ద్వితీయ సంవత్సరం 75 మంది పరీక్షలకు హాజరయ్యారు. వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ ప్రసూన తెలిపారు.

నాగలాపురంలో 80 శాతం ఉత్తీర్ణత

నాగలాపురం: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫలితాల్లో ఫస్ట్ ఇయర్‌లో 80 శాతం, సెకెండియర్‌లో 51శాతం ఫలితాలు నమోదు అయినట్లు ప్రిన్సిపల్ శ్రీలత తెలిపారు. మొదటి సంవత్సరంలో 74 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 59 మంది, రెండవ సంవత్సరంలో 67 మంది విద్యార్థులకు గానూ 65 మంది పాసయ్యారు. మొదటి సంవత్సరం బైపీసీలో వీ.మీన 404, ప్రీతిమా 384, దేవయాని 352, ద్వితీయ సంవత్సరంలో జె.వాసవి 770, జెనిఫర్ 758, సూర్య 755 మార్కులు, మొదటి సంవత్సరం ఎంపీసీలో లక్ష్మి 393, ముబారక్ 365, జగన్ 360 మార్కులు, రెండవ సంవత్సరంలో ఎంపీసీలో తులసి కృష్ణ 849, అకిలేష్ 703, ప్రవీణ్ కుమార్ 688 సాధించారు. ఒకేషనల్‌లో ఎం.తేజ 432, చంద్రు 816, ప్రవీణ్ కుమార్ 688 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ వివరించారు. మొదటి సంవత్సరం జనరల్‌లో 79.73 శాతం, రెండవ సంవత్సరం 50.77 శాతం, ఒకేషనల్‌లో 61.90 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆమె తెలిపారు.

వరదయ్యపాళెంలో బాలికలదే పైచేయి

వరదయ్యపాళెం: వరదయ్యపాళెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫలితాల్లో బాలికలే అత్యధిక మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 69శాతం, ప్రథమ సంవత్సరం విద్యార్థులు 46శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ పద్మావతి తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం సైన్స్, ఆర్ట్స్, విభాగాల్లో 75 మంది గాను 52 మంది ఉత్తీర్ణత సాధించారు. అలాగే ప్రథమ సంవత్సరంలో 60 మంది విద్యార్థులకు గాను 28 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఆమె వివరించారు. సెకెండ్ ఇయర్‌లో బైపీసీలో కె.కీర్తి (934), ఎం.కన్మణి (915) మార్కులు సాధించారు. ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో ఆర్.మహదీప్ (441), బైపీసీలో ఎం.సంధ్య (391) మార్కులు సాధించి కాలేజ్ టాపర్లుగా నిలిచారు.

గిరిజన సంక్షేమ కళాశాల విద్యార్థుల ప్రతిభ

శ్రీకాళహస్తి: పట్టణంలోని రాజీవ్‌నగర్‌లోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ ప్రతిభ కళాశాల విద్యార్థులు ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ప్రతిభ చూపారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో ప్రసన్న 1000 మార్కులకు గాను 978 సాధించింది. ఎంపీసీలో నిర్మల 967 మార్కులు సాధించింది. ఫస్ట్ ఇయర్‌లో 69 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. బైపీసీలో భవాని 434 మార్కులు, ఎంపీసీలో అశ్విని 449 మార్కులు సాధించారు. వీరిని ప్రిన్సిపల్ నాగసుబ్బారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సుధాకర్‌నాయుడు అభినందించారు.


ప్రతిభ చూపిన గిరిజన సంక్షేమ కళాశాల విద్యార్థులు